నమ్మకానికి దక్కిన గౌరవం

-రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్

-సిఎం నమ్మకాన్ని వమ్ము చేయను

షాద్‌నగర్ సెప్టెంబరు 10,ప్రభాతవార్త :
అడగక ముందే పదవులు ఇవ్వడమంటే నమ్మకానికి దక్కిన గౌరవమేనని తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్‌గా తనను నియమించడం అదృష్టంగా భావిస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం ప్రభాతవార్త ప్రతినిధితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. చైర్మన్ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. ప్రభుత్వరంగ సంస్థల బలోపేతంతో పాటు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అంచనాల కమిటీ, పబ్లిక్ అండర్ టేకింగ్ వంటి బాధ్యతలు ఇందులో ఎంతో ప్రధానమైనవని అన్నారు. ఈ కమిటీలో తనతోటి శాసన సభ్యులు, ఎమ్మెల్సీలతో పాటు సుమారు ఐదు మందికి పైగా ఐఏఎస్‌లు కూడా ఉంటారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరు కలిసి ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ ముందుకు పోవడానికి కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ పదవి తనకు వస్తుందని అనుకోలేదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు ఫోన్ చేసి తనకు కంగ్రాట్స్ చెబితే ఎందుకని అడిగానని తనను వరించిన పదవి గురించి చెప్పే సరికి అవాక్కయినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన గురుతరమైన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతానని హామీ ఇచ్చారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, సబ్ కలెక్టర్‌లు

-ప్రశాంత వాతావరణంలో నిమజ్జనంపై పలు చర్యలు

-కోకట్ కాగ్నా నది వద్ద నిమజ్జన స్థలి సందర్శన

వద్ద కాగ్నానది వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ, సబ్ కలెక్టర్‌లు

యాలాల సెప్టెంబరు 10,ప్రభాతవార్త : బుదవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి,సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్‌లు మంగళవారం యాలాల మండల పరిధిలోని కోకట్ కాగ్నా నది వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.నిమజ్జన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మాట్లాడారు.నది వద్ద బ్రిడ్జికి ఇరువైపులా ఏర్పాటు చేసిన బారికేడ్ల మరింత పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆర్‌అండబి అధికారులతో మాట్లాడారు.అదేవిధంగా నిమజ్జన సమయంలో దుర్ఘటనలు జరగకుండా హిందూ ఉత్సవ కమిటీ,మున్సిపల్ చైర్ పర్సన్‌లతో మాట్లాడారు. ముందు జాత్రగా నది వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.అదేవిధంగా నీటిలో మునగకుండా లైవ్ జాకెట్‌లను ఉంచుకోవాలన్నారు.వాహనాలు నిమజ్జనం తర్వాత అడ్డదిడ్డంగా రాకుండా ఓ క్రమ పద్ధతిలో వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.వినాయకులు మండపాల నుంచి నిమజ్జనానికి ఊరేంగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.అన్యమత ప్రార్థనా స్థలాల వద్ద ప్రశాంత వాతావారణంలో ఊరేగింపు జరిగేలా కట్టుదిట్టమైన చర్యలపై వారు పలు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తాండూరు డిఎస్పీ,రూరల్ సిఐ.యాలాల ఎస్ఐ,మున్సిపల్ కమీషనర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చూపిన పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

దౌల్తాబాద్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త: పంచాయితీ కార్యదర్శులు తమ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి అన్నారు.వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామపంచాయితీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం మహించాడని మంగళవారంరోజు జిల్లా ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి సస్పెండ్ చేశారు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ...మండలంలోని అల్లాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిని తమ పంచాయితీలో ఎన్ని ఇండ్లు వర్షానికి కూలిపోయాయో ఆ ఇండ్లకు సంబంధించిన సమాచారం ఇవ్వాలని చెబితే నిర్లక్ష్యం వహించాడని,అందుకుగాను తానే స్వయంగా సోమవారం సాయంత్రం అల్లాపూర్ గ్రామానికి వెళ్లి గ్రామస్తులను అడిగి తెలుసుకోవాడం జరిగిందని అన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహించినందుకుగాను పంచాయితీ కార్యదర్శిని సస్పెండ్ చేసినట్లు ట్రైనీ కలెక్టర్ తెలిపారు.దౌల్తాబాద్ మండలంలో ప్రస్తుతం వర్షానికి కూలిన ఇండ్లు 19 ఉన్నాయని,ఇంకా మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షానికి కూలిన ఇండ్లు ఎవరివైన ఉంటే కూలిన ఇల్లు ఫోటో,ఇంటి యజమాని రేషన్‌కార్డు,ఆధార్‌కార్డు,బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాఫీలను దరఖాస్తు ఫారానికి జతచేసి మండల తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులు చేపట్టేందుకు బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్ లో పాఠశాలల్లో పారిశుధ్య పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు, వరి ధాన్యం సేకరణ కేంద్రాల్ల చెల్లింపుల విషయంపై జిల్లా మహిళా సమైక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ఆదర్శ పాఠశాలల నిర్వహణ మెరుగుపరచాలని ఉద్దేశంతో పారిశుద్య పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ పాఠశాలకు పంచాయతీరాజ్ శాఖ పట్టణ పాఠశాలకు మున్సిపల్ పరిపాలన శాఖకు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పెట్టడం సమస్యగా మారిందని ఆయన అన్నారు. పాఠశాల పారిశుధ్యం పై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతినెల 3 వేలను 20 వేల రూపాయల వరకు పాఠశాలల నిర్వహణ నిమిత్తం చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులకు పూర్తి చెల్లింపులు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పనులు పూర్తి అయ్యి, ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డు పూర్తయిన వారికి తప్పనిసరిగా చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో 2021 రబీ నుంచి 5 సీజన్లగా వరి ధాన్యం సేకరణ కేంద్రా లను నిర్వహించిన మహిళా సంఘాలకు రావలసిన సర్వీస్ ఛార్జీలకు (కమిషన్) సంబంధించి రూ.2.47 కోట్లు మంజూరు కావడం జరి గిందని, వీటిని మహిళా సంఘాలకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిడి సరోజ, డిపిఎం రామమూర్తి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలవేలు, పలు మండలాల మహిళా సమాఖ్య సం ఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టిన పనుల బిల్లులను సమర్పించాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనుల బిల్లుల పరిశీలన పూర్తి చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనుల రికార్డుల పరిశీలనను ప్రత్యేక అధికారులు కలెక్టర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద 924 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని, ఇప్పటికే 450 పాఠశాలకు సంబంధించి చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాల భవనాల మరమ్మత్తులు, త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల నిర్మాణానికి సంబంధించిన పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు సూచించారు. రికార్డుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసినట్లయితే పాఠశాలల్లో చేపట్టిన పనులకు త్వరలోనే చెల్లింపుల ప్రక్రియ చేపట్టేందుకు వీలుగా ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంబి రికార్డుల ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, డీఆర్‌డీఓ శ్రీనివాస్, డీఈఓ రేణుకా దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

బిజెపితోనే దేశం సుభిక్షం : ఎంపి ఈటల

మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త : భారత దేశం సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలంటే బిజెపితోనె సాధ్యమని నమ్మిన ప్రజలు దేశంలో మూడో సారి పార్టీకి పట్టం కట్టారని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపి పాల్గొని ఈ సందర్భంగా పలువురి నాయకులకు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కుటుంబ పార్టీ కాదని, సామాన్య కార్యకర్తను సైతం ఉన్నత స్థానంలో నిలబెట్టే రాజకీయ పార్టీ అని అన్నారు. దేశం బాగు కోసం బిజెపి అధికారంలో ఉండాలని పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పట్టం కట్టారని, అదేవిదంగా తెలంగాణలో కూడ వ్యక్తుల కోసం కాకుండ స్వచ్ఛమైన నీతివంత పాలన సాగాలంటే బిజెపి అధికారంలోకి రావాలని ప్రజలు కోరు కుంటున్నారని తెలిపారు. ప్రపంచ చిత్ర పటం మీద భారతదేశ ఔనత్యాన్ని సగౌర్వంగా నిలిబెట్టిన బిడ్డ మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అని అన్నారు. రష్యా, ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పేందుకు మన ప్రధాని మోదీని ఇరు దేశాల ప్రసిడెంట్‌లు పిలువడంతోనె ఆయన గొప్పతనమేందో తెలిసిపోయిందని అన్నారు. నెహ్రూ తర్వాత మూడో సారి ప్రధాని అయిన నేత నరేం ద్రమోదీ అని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిజెపికి మద్దతుగా నిలిచి ఓట్లు వేశారని, మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీకి తిరుగులేని మెజార్టీ అందించారని తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఎవరిని తట్టిన బిజెపికి అనుకూలంగా ఉన్న ప్రజలే అదికంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలోనె అత్యధికంగా మేడ్చల్ జిల్లాలో పార్టీ సభ్యత్వ నమోదును రికార్డు స్థాయిలో చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులకు గుర్తింపు ఉండా లంటే ముందుగా పార్టీ సభ్యత్వం కలిగి ఉండాలని అన్నారు. పార్టీలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నుంచి సామాన్య కార్యకర్త వరకు ఎవరైనా సభ్యత్వం తీసుకుంటారని తెలిపారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలని, బూత్‌ల వారిగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఒక్కో బూత్‌లో 200 మం దికి తగ్గకుండా సభ్యత్వం చేయిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ మోహ న్‌రెడ్డి, నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి, మేడ్చల్ మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు అంజనేయులు, మాజీ జడ్పిటిసి శైలజా హరినాథ్, సీనియర్ నాయకుడు నందారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు నర్సింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, జగన్ గౌడ్, తిర్మల్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పోచయ్య, అర్జున్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పూడూర్ గ్రామంలో నందారెడ్డికి బిజెపి సభ్యత్వ నమోదును అందజేస్తున్న ఎంపి ఈటల రాజెందర్

వినాయక నిమజ్జన ఏర్పాట్లను సక్రమంగా చేపట్టాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం

మేడ్చల్ చెరువును సందర్శించిన కలెక్టర్ గౌతం

మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త : వినాయక నిమజ్జన ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రమైన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం అన్నారు. మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్, మేడ్చల్, సుతారిగూడ చెరువులను కలెక్టర్ సందర్శించి అక్కడ వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెరువుల వద్ద సీసీ కెమరాలను ఏర్పాటు చేయాలని, అదే విదంగా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎంతమంది వస్తారో అంచనా వేసి అందుకు తగిన విదంగా టాయిలెట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాలు ఒకే చోట నిలిచిపోకుండా సమీపంలో ఉన్న చెరువుల వద్దకు మళ్లించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చాడాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీల కమిషనర్లు నాగిరెడ్డి, స్వామి, ఇరిగేషన్ ఈఈ సునీత, ఎసిపి వెంకట్‌రెడ్డి, ఎంపిడిఓలు వసంత లక్ష్మీ, మమతబాయి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి గిరిజనుల ఆవేదన

ఎమ్మెల్యే కసిరెడ్డిని కలుసుకుని ఆవేదనను వ్యక్తం చేస్తున్న గిరిజన రైతులు

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:
ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోవలసి వస్తుందనే ఆంధోళనలతో పలువురు గిరిజనులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఆర్‌ఆర్‌ఆర్ రోడ్డు నిర్మాణంపై సర్వే సంస్థలు మార్కింగ్ వేసి వెళ్ళారు. మండల పరిధిలోని మేడిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలోని గుడితండా మీదుగా మార్కింగ్ వేశారు. దీంతో ఆప్రాంతానికి చెందిన పలువురు గిరిజన రైతులు తీవ్ర ఆంధోళనలకు గురైనట్లు తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలో ఇతర ప్రాంతానికి వెళుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని గుడితండాకు చెందిన పలువురు గిరిజనులు కలుసుకున్నారు. వీరి అభ్యర్థన మేరకు తండా సమీపంలో వేసిన మార్కింగ్ స్థలానికి ఎమ్మెల్యే వెళ్ళారు. దీంతో ఆప్రాంతానికి చెందిన గిరిజన మహిళలు, రైతులు ఎమ్మెల్యే కసిరెడ్డిని కలుసుకుని తమ మొరను వినిపించారు. ట్రిబుల్‌ఆర్ రోడ్డు నిర్మాణంతో తమ విలువైన భూములు కోల్పోతే మాభవిష్యత్తు అంధకారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ఉంటుందని, ప్రస్తుతం సర్వేలు మాత్రమే కొనసాగుతున్నాయని, మీఆవేదనను తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగలనని అన్నారు. ఎమ్మెల్యేను కలుసుకున్న వారిలో తావు, చంద్రు, రమేశ్, లోక్య, హర్య, దోళి, చాంది, అనిత, విజయ్‌రాథోడ్ ఉన్నారు.

నేడు ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయంకు ఎమ్మెల్యే....

ఆమనగల్లు తహశీల్దార్ కార్యాలయానికి బుధవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రానున్నారు. ఉదయం 10గంటలకు కార్యాలయం విచ్చేసి సంబంధిత అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహిస్తారని ఆయన వివరించారు. అలాగే ఇటివల కురిసిన వర్షాలకు ఇండ్లు కోల్పోయిన పలువురు బాధితులకు పరిహారంను అందిచనున్నట్లు తెలిపారు.

మురుగు...పరుగు

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త:
ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో అంతర్గత మురుగు కాల్వకు చెందిన మ్యాన్‌హోల్ మరమ్మతులకు గురైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో సమస్య మరింత ఉత్పన్నం కావడంతో మురుగు నీరు రోడ్డుపై పారడంతో ముక్కులు పెక్కటిల్లేలా దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులకు ప్రయత్నించినా సమస్య పరిష్కారం కాకపోవడంతో గత కొన్ని రోజుల నుండి మురుగు బహిరంగంగా ప్రవహిస్తుంది. దీంతో ఆప్రాంతం నుండి రాకపోకలకు ఇబ్బందులు ఎదు రౌతున్నాయంటున్నారు. సమీపంలో పాఠశాలలు ఉన్న నేపథ్యంలో సమస్యకు పరిష్కారం వెంటనే చూపే విధంగా మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

మున్సిపాలిటీలో 6 గ్రామాలు విలీనం

-బాధ్యతలు చేపట్టిన కమిషనర్..బోర్డుల ఏర్పాటు

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో ఆరు గ్రామపంచాయతీలు విలీనం చేయడంతో మంగళవారం అధికారులు ఆవరణలను స్వాధీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుషాపూర్, అంకుశాపూర్, మాదారం, ఎదులాబాద్, మర్రిపల్లిగూడ, ఘణాపూర్ గ్రామాలను ఘట్‌కేసర్ పురపాలక సంఘంలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. ఇటీవలే ఘట్‌కేసర్ ఎంపిఓ రవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీల రికార్డులను జిల్లా కలెక్టర్ (పంచాయతీ విభాగం) కు అప్పగించారు. దీంతో ఆరు గ్రామపంచాయతీలు ఘట్‌కేసర్ పట్టణంలో భాగంగా వార్డులుగా మారడంతో నిర్వహణ కమీషనర్ ఆధీనంలోకి వెళ్లింది. ఈమేరకు మంగళవారం మున్సిపల్ కమీషనర్, ప్రత్యేక అధికారి శ్రీపాధరావు, చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్‌లు ఆరు గ్రామపంచాయతీ కార్యాలయాలకు వెళ్లి తాజా మాజీ ప్రజాప్రతినిధుల సమక్షంలో రికార్డులను స్వాధీనం చేసుకొని బాధ్యతలు తీసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలపై పంచాయతీల పేరు తొలగించి ఘట్‌కేసర్ పురపాలక సంఘం వార్డు కార్యాలయంగా మార్పు చేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ప్రజాప్రతినిధులతో వారు కొద్ది సేపు సమావేశమై స్థానిక సమస్యలు, పారిశుద్య, నీటి సరఫరా నిర్వహణపై చర్చించారు. చైర్‌పర్సన్, కమీషనర్‌లను నాయకులు శాలువాలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, మేనేజర్ వెంకట్‌రెడ్డి, రిటైర్డ్ మల్లారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డుసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాకరవాణి ప్రాజెక్టును పరిశీలించిన కడ ప్రత్యేక అధికారి

బొంరాస్‌పేట్,సెప్టెంబర్10,ప్రభాతవార్త :
బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ గ్రామంలో ఉన్న కాకరవాణి ప్రాజేక్టును కొడంగల్ కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పరిశీలించారు.ప్రాజేక్టు అలుగు, సాగుకాలువలను పరిశీలించి ప్రాజేక్టు క్రింద సాగుచేస్తున్న పంటలు, సాగువిస్తీర్ణం వివరాలను అడిగితెలుసుకున్నారు.ఏర్పుమళ్ళ గ్రామం నుండి దోమ మండలంకు రోడ్డు వంటి విషయాలను కాంగ్రేస్‌పార్టీ నాయకులు అయన దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది.అనంతరం ప్రాథమిక పాఠశాల తుంకిమెట్ల,ప్రాథమికోన్నత పాఠశాల ఏర్పుమళ్ళ,బురాన్‌పూర్,బొంరాస్‌పేట్ తదితర పాఠశాల అవరణను పరిశీలించారు.పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలు కాంపైండ్ వాల్,కిచెన్ షెడ్డు,అదనపు గదులు,పెయింటింగ్స్ వంటి విషయాలను ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంజిల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు వెంకట్‌రాములుగౌడ్,సీనియర్ నాయకులు రాజేష్‌రెడ్డి,రాంరెడ్డి,మల్లేషం,పాఠశాల ఎచ్ఎం వెంకట్‌రెడ్డి,ఉపాధ్యాయులు నీలకంఠం,శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి ప్రాజెక్టు కాలువలు కబ్జా !

మంబాపూర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్

-యధేచ్ఛగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
-అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు !!
-పంచాయతీ నోటీసులు పంపిన ఆగని నిర్మాణం !
-పనులు నిలిపివేయకుంటే పోలీసులకు పిర్యాదు : ఏఈఈ

విచారణ జరుపుతున్న ఏఈఈ మాధురిలత

పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: పెద్దేముల్ మండల పరిధిలోని కోటపల్లి ప్రాజెక్టు కాలువలు కబ్జాకు గురవుతున్న పట్టించుకునేవారే కరువయ్యారు.కాలువలు కబ్జాకు గురి కావడంతో చివరి ఆయకట్టు భూములకు నీరందక పంటలు ఎండిపోయిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం మండల పరిధిలోని మంబాపూర్ జ్యోతిబాపూలే సమీపంలో కాలువలను కబ్జా చేసి ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. అట్టి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కూడా ఏకంగా జీ ప్లస్ వన్ తరహాలో కడుతున్న అడ్డుకునే వారే కరువయ్యారని పలువురు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. చిన్నపాటిఇంటిని నిర్మించుకోవాలంటే సవాలక్ష కొర్రిలు పెడుతు సామాన్యులకు చుక్కలు చూపెడుతున్న సంబందిత అధికారులకు బడాబాబులు చేపడుతున్న నిర్మాణాలు కనిపించడంలేదా అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. హైదరాబాద్-తాండూరు ప్రధాన రహదారిపై నిత్యం వెళుతున్న సంబందిత అధికారులకు ఇవేమి కనిపించడంలేదా అని ప్రశ్నిస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌కు వివరణఅడుగగా గ్రామ పంచాయతీ నుంచి నోటీసు పంపిన నిర్మాణం చేపడుతున్నారని వివరణ ఇచ్చారు. అనుమతులు లేకున్న అక్రమంగా నిర్మిస్తున్నారన్నా విషయాన్ని తెలుసుకున్న ఇరిగేషన్ ఏఈఈ మాధురిలత,వర్క్ ఇన్స్‌పెక్టర్ ముకుందం,పంచాయతీ కార్యదర్శి సంజీవ్‌తో కలిసిమంగళవారం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం చేపడుతున్న స్థలములో కొలతలు కొలిచి చూడగా ఇరిగేషన్‌కు సంబందించిన కొంత స్థలం కబ్జాకు గురైనట్లు గుర్తించారు. నిర్మాణానికి సంబందించిన అనుమతులు ఉన్నాయా అని నిర్వహకులను అడుగగా తమకు ఏమి తెలియదనిచెప్పడంతో ఆమే ఆసహనం వ్యక్తంచేశారు. అనుమతులు లేకుండా పనులు చేపడితే చర్యలు తప్పవని, పనులను వెంటనే నిలిపివేయాలని ఆదేశించారు.నిర్మాణపు పనులను కొనసాగిస్తే తహసిల్దార్‌కు, పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి తదుపరి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసు

నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయం : మర్రి రాజశేఖర్ రెడ్డి

బోయిన్‌పల్లి చౌరస్తాలో గణేష్ మండపంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, జంపనప్రతాప్ తదితరుల

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: గణేషష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని 29 యేండ్ల నుంచి రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి చౌరస్తాలో గణేష్ నవరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బోయిన్‌పల్లి విద్యా గణపతి ఆలయ ఆవరణలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, ఆల్ ఇండియా అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్‌లు పాల్గొన్న గణేష్ మండపానికి 5 కిలోల వెండి కిరిటం, కిలో బంగారం నగ, ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నాయకులు రాము గౌడ్,రవిందర్, సాయిగౌడ్ యాదవ్‌లు పాల్గొన్నారు.

అర్హులైనవారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. బేగంపేట ఓల్డ్ కస్టమ్స్‌కు చెందిన అబ్దూల్ జలీల్‌కు మెరుగైన వైద్యానికి సిఎం.ఆర్.ఎఫ్. నుంచి మంజూరైన రూ.31 వేల చెక్కును మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీహరి, హారీఫ్,వెంకటేషన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రులను సుఖసంతోషాలతో జరుపుకోవాలి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



గణపతి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

కొంపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ రింగ్ బస్తీ, సీసల బస్తీలో గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కార్పొరేటర్ కోలుకుల జగన్ ఏర్పాటు చేసిన గణపతి వద్ద మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. తదనంతరం డివిజన్ యూత్ నాయకులు కొలుకుల సాయి నరసింహ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బౌరంపేట్ పాక్స్ చైర్మన్ ఎం.బాల్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్లు రుద్ర అశోక్, విజయ్ రాంరెడ్డి, నాయకులు మల్లేష్, జైహింద్, పాపిరెడ్డి, విఠల్, సూర్య, శైలు, పాపులుగౌడ్, సత్యరాజు, గిరీష్, ప్రభాకర్, హాజీ, యాదగిరి, కిరణ్, వెంకటేష్,మంజుల,సంతోష,లక్ష్మీ, శోభలు పాల్గొన్నారు.

మోండా డివిజన్‌లో పూజలు చేసిన మాధవి లత

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: గణేష్ నవరాత్రి వేడుకలను పురస్కరించుకొని సోమవారం రాత్రి మోండా డివిజన్‌లోని సెకండ్ బజార్, ఈస్ట్ మారేడ్‌పల్లి టీచర్స్ కాలనీ పరిసర ప్రాంతాల్లోని గణేష్ మండపాల్లో నిర్వహించిన వేడుకలకు హైదరాబాద్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ మాధవి లత, మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణకు తక్షణమే చట్టం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సాయికుమార్

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: సుప్రీంకోర్టు 7 గురు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చి ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ తీర్పు అమలుకు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం తీసుకురావాలని తెలంగాణ ఎరుకల (గిరిజన) హకు ్కల ఐక్య పోరాట సాధన సమితి డిమాండ్ చేసింది. 7 దశాబ్దాలుగా రాష్ట్రంలో ఎరుకల జాతి ఉన్నప్పటికి భూమి, విద్యా, ఉద్యోగ, సంక్షేమం తదితర రంగాలలో ఏలాంటి అభివృద్ధికి నోచుకోక అత్యంత వెనుకబడి ఉన్నారని సమితి ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోనేరు సాయికుమార్, సలహాదారు చిరంజీవి, కె.యాద గిరి తదితరులు మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్టీ వర్గీకరణ చేయక పోవడంతో ఎరుకల జాతికి ఏలాంటి ప్రయోజనం చేకూరడం లేదన్నారు. వర్గీకరణ చేయాలని వారు సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఏకలవ్య కార్పోరేషన్‌కు 1000 కోట్లు నిధులు కేటాయించి, పాలక మండలిని నియమించాలని, పందులు పెంపకానికి ఒక్కొక్క కుటుం బానికి రెండు ఎకరాల భూమిని పంపిణి చేయాలని, బుట్టలు, తట్టలు అలడానికి ప్రభుత్వమే ఈత ఆకులను సరఫరా చేయాలని, 1033 సొసైటీలకు నిధులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

కంటోన్మెంట్ మట్‌పోర్ట్‌లో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న ఉమా మహేష్

కంటోన్మెంట్ పరిధిలో...

కంటోన్మెంట్,సెప్టెంబర్ 10 ప్రభాతవార్త: భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి ప్రపంచ మహిళా లోకానికి స్ఫూర్తిని ఇచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మట్‌పోర్ట్‌లోని దోబీఘాట్ వద్ద ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్రినాథ్‌ఝు యాదవ్, చిర్రబోయిన సంతోష్ యాదవ్, సదానంద్ గౌడ్, ఆర్.డి.నాగేశ్ యాదవ్, తేజ్‌పాల్, బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, సదానంద్, తదితరులు పాల్గొన్నారు.

మగ్ధూంభవన్‌లో...

సభలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వెంకట్‌రెడ్డి, సాంబశివరావు, బాలమల్లేష్ తదితరులు

చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దోరలు, దేశ్‌ముఖ్‌లు, రజకార్లను గడగడలాడించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ఉధృతంగా కొనసాగించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిసిల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం మగ్ధూంభవన్, రాజ్‌బహదూర్‌గౌర్ హాల్‌లో జరిగిన ఐలమ్మ 39వ వర్ధంతి సభలో వారు ప్రసంగించారు. ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎన్.బాలమల్లేష్ అధ్యక్షత వహించారు. కుల, మతాలకు అతీతంగా సాగించిన ఈ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి హిందూ, ముస్లింల ఐక్యతను దెబ్బతీసేందుకు బిజెపి ప్రయత్నిస్తున్నదని వారు ఆరోపించారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగు బలహీనవర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా హింసించి, ప్రజలను నరకయాతన పెట్టారని వారు ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని కొనసాగించారన్నారు. బాచ్‌న్ కల్మోక్తదొర అనే వారితో బందూకులు పట్టించిన ఐలమ్మకు వారు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను నేటి తరాలకు అందించడానికి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని వారు కోరారు. ఈ సభలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్యపద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి సాయిల్‌గౌడ్, గిరిజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి అంజయ్యనాయక్, దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కవాడిగూడలో...

ముషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా కవాడిగూడలోని తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ బహుజన ధీరత్వానికి ప్రతీకగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, మాజీ కార్పోరేటర్ వి.శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ, తెలంగాణ రజక అభివృద్ధి సంస్థ గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ నరసింహ, నాయకులు మందలపు గాంధీ, జూపల్లి రాజశేఖర్, కొండమీది హరి నాథ్, బొడ్డుపల్లి చుక్కయ్య బీజేపీ నాయకులు మహేందర్ బాబు, బీఆర్ఎస్ నాయకులు సిరిగిరి శ్యాం, కల్వగోపి తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్‌లో..

నిజాంపేట్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : వీరనారి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్ వద్ద సిపిఎం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బాల వెంకటేశ్వరరావు, బి.వెంకట రామయ్యలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీరవనిత. సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ, ధైర్యశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎం.చంద్రశేఖర్, వెంకట రాజం, బాలు, రవి, యాదగిరి, వినయ వికాస్, నరసింహలు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్టలో...

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : పాలకుర్తి చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జగద్గిరిగుట్ట ఐలమ్మ విగ్రహానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షుడు రాము, సీపీఐ నాయకులు సహదేవరెడ్డి, బాబు, సమేల్, రవి, నర్సింహా, నగేష్, చారి, ఇమామ్, యాదగిరి, నారాయణలు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన డి.కె.ఆరుణ

సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.ఆరుణ తదితరులు

నిజాంపేట్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డి.కె.ఆరుణ, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తవారిని సభ్యులుగా చేర్పించి కొందరికి సభ్యత్వ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.ఎమ్మార్ఎస్ రాజు పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు..

వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న డి.నర్సింగరావు

మూసాపేట్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

వివేకానందనగర్ డివిజన్ బాగంబీర్ శాంతినగర్‌లో టీం చదుర్భుజ వినాయక భక్త బృందం అధ్యక్షుడు ఎం.అజయ్ ముదిరాజన బీజేవైఎం నాయకుడు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నవరాత్రి ఉత్సవంలో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివేకానందనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి.నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు లలిత, మాధవి, స్థానికులు ప్రభాకర్‌గౌడ్, అల్లం మహేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మహేష్ కుమార్ గౌడ్‌కు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అత్తాపూర్ సెప్టెంబర్10,ప్రభాతవార్త : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.....రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఒక బహుజన బిడ్డకు అవకాశం కల్పించడం సంతోషంచదగిన విషయమని కాంగ్రెస్ పార్టీలో అందరికి సమూచిత స్థానం లభిస్తుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన కార్పొరేటర్

పాఠశాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్

పేట్ బషీరాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి వెన్నెల గడ్డలోని గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ ట్రస్ట్ వారి సహాయ సహకారాలతో 2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మండిల పరిషత్ ప్రభుత్వ పాఠశాలను బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు కోర్మిల్ల సంజీవ్‌రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, కృష్ణ, బీరప్ప, బాల మల్లేష్, ఎశ్వంత్, మహేష్, శ్రావన్ గౌడ్, సందిప్ గౌడ్, మహేష్‌గౌడ్, మహేష్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

నల్లకుంట డివిజన్‌లో ఎమ్మెల్యే కాలేరు పాదయాత్ర

అధికారులతో కలిసి స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌లోని చారిలైన్‌లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆయా శాఖల అధికారులతో కలిసి మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. చారిలైన్‌లోని ఫీవర్ ఆసుపత్రి బ్యాక్‌సైడ్, మెయిన్‌రోడ్ ఏరియాలో పాదయాత్ర నిర్వహించి స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నల్లకుంట డివిజన్‌లో సిబ్బంది పారిశుద్ధ్య పనులు నిర్వహించడం లేదని, చెత్తా, చెదారం పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, స్ట్రీట్ లైట్లు వెలగకపోవడంతో చీకట్లో నడవ వలసి వస్తుందని స్థానికులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి యుద్ధప్రాతిపదికన సమస్యలను పరిష్కారించాలని సూచించారు. ఈ పాదయాత్రలో అధికారులు హేమలత, ప్రశాంతి, మనీషా, అంబిక, డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, బస్తీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైడ్రాకు మద్దతు పలికిన ఆల్ ఇండియా జైహింద్ పార్టీ

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేపట్టిన హైడ్రాకు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది దశరథరామిరెడ్డి చెప్పారు. హైడ్రా ప్రకంపనాలు వల్ల అక్రమార్కుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయని, మన రాష్ట్రంలో చేపట్టిన హైడ్రాను చూసిన ఇతర రాష్ట్రాల కూడా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఏలాంటి పరిస్థితులు ఎదురైన హైడ్రాను సిఎం ఖచ్చితంగా అమలు చేసి తీరాలని ఆయన కోరారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాలు, మతాలకు, వ్యక్తులకు, పార్టీలకు అతీతంగా ఈ హైడ్రాను రాష్ట్రంలో అమలు చేయాలని కోరుతూ కోట్లాది మంది ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన చెప్పారు. కొన్ని రాజకీయ శక్తులు ఈ హైడ్రాను అడ్డుకోవాలని చూస్తున్నాయని, సిఎం ఏలాంటి వత్తిళ్ళకు లొంగకుండా ముందుకు సాగాలని, అక్రమణకు గురైన భూములను స్వాదీనం చేసుకోవాలని కోరారు. అవసరమైతే హైడ్రాపై అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, కూల్చివేతల వల్ల నష్టపోయిన పేదలకు బిపిఎల్‌లో ఉన్నవారికి పునరావాసం కల్పించి నష్టపరిహారం చెల్లించాలని, కబ్జాలకు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజ శ్రీనివాస రావు కూడా పాల్గొన్నారు.

మంత్రివర్గ విస్తరణలో గడ్డం వివేక్‌కు చోటు కల్పించాలి

-డిఎస్డీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్

ప్రసంగిస్తున్న డిఎస్డీ రాష్ట్ర అధ్యక్షుడు వల్లభనేని ప్రసాద్

చిక్కడపల్లి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్‌ప్రభుత్వంలో జరిగే మంత్రివర్గ విస్తరణలో చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన గడ్డం వివేక్‌వెంకటస్వామికి మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని డెవలప్‌మెంట్ సొసైటీ ఫర్ ది డీఫ్(డిఎస్డీ) జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ కోరారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని డిఎస్డీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఎన్నో దశాబ్దాల నుంచి కాంగ్రెస్‌లో ఉన్న గడ్డం వెంకటస్వామికి ఆపార్టీతో విడదీయరాని అనుబంధం ఉందని, మంత్రివర్గంలో చోటు కల్పించి దివ్యాంగులు, మహిళా సంక్షేమ శాఖను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో డిఎస్డీ కార్యదర్శి వి.భారతి, ఉపాధ్యక్షుడు కాటమోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు తక్షణమే ఆరు నెలల వేతనం చెల్లించాలి

సైఫాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త: తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటి హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ సిబ్బందికి గత ఆరు నెలలుగా చెల్లించవలసిన వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది మంగళవారం ఒక గంట సేవు విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఇందులో భాగంగా కింగ్‌కోఠి ఆసుపత్రిలో కూడా సిబ్బంది ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి మాసం నుంచి ఈ సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులు విడుదల కాకపోవడంతో సిబ్బందికి వేతనాలు లేక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిషత్ కమిషనర్ వేతనాల గురి ంచి రాష్ట్ర ప్రభు త్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా స్పందించకపోవడంతో నేడు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టవలసి వచ్చిందన్నారు. కార్మికులకు వేతనాలు లేకపోవడంతో ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులకు డబ్బులు లేక అల్లాడిపోతున్నారని, ఇల్లు గడవక పస్తులతో కాలయాపన చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరదలు వచ్చి ఆనారోగ్య పరిస్థితులు ఉన్నందున కార్మికులు సమ్మె చేయకుండా మా అకలి కేకలు ప్రభుత్వానికి తెలియజేయానికి మాత్రమే ఒక గంట సేవు ధర్నా నిర్వహించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే కార్మికులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తప్పనిసరి పరిస్థితుల్లో విధులను బహిష్కరించి సమ్మె నిర్వహించవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

కింగ్‌కోఠి ఆసుపత్రి ఎదుట కార్మికుల ధర్నాలో మాట్లాడుతున్న ఎం.నర్సింహ్మా

అధికారులు,ఉద్యోగులను చైతన్య పర్చడమే వర్క్‌షాప్ ఉద్దేశ్యం

-హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఇంచార్జి వి.వి.రావు.

బేగంపేట సెప్టెంబరు 10,ప్రభాతవార్త

హిందీ భాష ను ఉపయోగిస్తూ అధికారులు,ఉద్యోగులను చైతన్య పర్చడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఇంచార్జి వి.వి.రావు అన్నారు.మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులు మరియూ ఉద్యోగుల కోసం హిందీ వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించిన ఎయిర్‌పోర్ట్ జనరల్ మేనేజర్, కో ఆర్డినేషన్ ఇంచార్జి వి.వి.రావు మాట్లాడుతూ అధికార భాషకు సంబంధించిన నిబంధనల అమలులో శాఖాధిపతుల పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు.ఈ వర్క్‌షాప్ తరువాత శిక్షణ పొందిన అధికారులు తమ రోజు వారీ కార్యాలయ పనుల్లో హిందీని విరివిగా ఉపయోగిస్తారన్న నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేసారు. వర్క్‌షాపుకు అతిధిగా హాజరైన వక్త భారత ప్రభుత్వ అధికార భాషా విభాగం,హిందీ బోధనా పధకం డిప్యూటీ డైరక్టర్ రిటైర్డ్ కమాలుద్దీన్‌ను వి.వి.రావు స్వాగతిస్తూ ఈ రంగంలో ఆయన అనుభవం మరియూ స్ఫూర్తిదాయకమైన పనితీరు వల్ల ఈ వర్క్‌షాప్‌కు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కమాలుద్దీన్ మాట్లాడుతూ హిందీ పదజాలంపై వివరించారు.శుక్లా ఉపేంద్ర కుమార్ మాట్లాడుతూ హిందీలో పనిచేయడం ద్వారా ఈ పధకాల నుంచి ప్రయోజనం పొందవచ్చని అన్నారు.హిందీ పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించే వివిధ పోటీలను గురించి రీసెర్చి జాయింట్ జనరల్ మేనేజర్ అపూర్వ జైన్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్స్ జాయింట్ జనరల



ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధికారులు

భూమి, భుక్తి కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమావేశంలో ఎఓ అబ్దుల్ రహమాన్, బిసి వెల్ఫర్ సూపరింటెండెంట్ నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

మామిడ్యాలలో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి తదితరులు

ములుగు, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): భూస్వామ్య దోపిడీ వ్యవస్థపై సమరశంఖం పూరించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ములుగు మండల పరిధిలోని మామిడ్యాల ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులతో కలిసి భూపాల్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాల్‌నర్సయ్య, నవీన్, నగేష్, మధు, మల్లయ్య, శ్రీధర్, పాండు, బాబు, కర్ణాకర్, గణేష్, రజనీకాంత్, నగేష్ పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మర్కుక్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను పాపోళ్ల రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మర్కుక్ రజక సంఘం అధ్యక్షుడు కర్రోళ్ల కరుణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బబ్బూరి మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, లింగ సత్యనారాయణ, రజక సంఘం సభ్యులు కర్రోళ్ల నవీన్, నర్సింలు, మల్లేశం, బాలరాజు, బాబు, చింటు, వంశీ, యువన్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ పట్టణంలో...

గజ్వేల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ అని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, పీడిత, అనగారిన వర్గాల కోసం అగ్రవర్ణాలతో పోరాటం చేసిన మహనీయురాలు చాకలి ఐలమ్మ కాగా, ఆమె పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, రజక సంఘం నేతలు శ్రీధర్, రాజయ్య, ఏఎంసి డైరెక్టర్లు కరుణాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, యాదగిరి, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములుగౌడ్, నేతలు లక్ష్మారెడ్డి, జహీర్, రామచంద్రారెడ్డి, బలరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో...

నర్సాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలోని రజక వాడలో మంగళవారం ధీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్ అధ్వర్యంలో రజక సంఘం నాయకుల అధ్వర్యంలోనిర్వహించగా బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి,ఆంజనేయులుగౌడ్, గొల్ల శ్రీనివాస్‌వాస్‌యాదవ్‌లతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చాకలి ఐలమ్మ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈమేరకు భూమి కోసం, భక్తి కోసం వెట్టి చాకరి విముక్తి కోసం సాయుధ పోరాటం చేసిన ధీరవనిత అన్నారు. తెలంగాణా ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ఆమేచేసిన సేవలను వారు కొనియాడారు. ఈసందర్భంగా ధీరవనితి చాకలి ఐలమ్మ వర్ధంతిని నర్సాపూర్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు డి.ఆంజనేయులుగౌడ్, బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి,ఆంజనేయులుగౌడ్, గొల్ల శ్రీనివాస్‌వాస్‌యాదవ్ లతో పాటు స్థానిక రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

భక్తుల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించాలి

కంచి పరమాచార్య శ్రీవిజయేంద్ర సరస్వతి

వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్ర నిర్వహణ అద్భుతంగా ఉందని, భక్తులకు మరింత సేవలు విస్తృతం చేసి ఆధ్యాత్మిక భావన పెంపొందించాలని కంచి పరమాచార్య శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామీజీ ఉద్బోధించారు. చాతుర్మాస్య దీక్షలో ఉన్న కంచి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతిస్వామి వారిని మంగళవారం క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ధర్మ ప్రచారంలో భాగంగా భక్తి భావన పెంపొందించి వారి ఆనందమయ జీవితానికి దోహదపడాలని ఆకాంక్షించారు. దైవభక్తి, వేదవిద్యను ప్రపంచవ్యాప్తం చేస్తూ భక్తులను సన్మార్గంలో నడిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీవిద్యాధరి క్షేత్రం, శ్రీచంద్రమౌళీశ్వర ఆలయం, శ్రీశారద స్మార్త వేద విద్యాలయం నిర్వహణ, ప్రతీరీ గోడ నిర్మాణంతోపాటు ఆలయం వద్ద చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను కంచి స్వామి వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్వామి వారు సంతృప్తి వ్యక్తం చేస్తూ సిద్ధాంతి చంద్రశేఖరశర్మపై పరమేశ్వరుడి అనుగ్రహం, అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అలాగే దినదినాభివృద్ధి చెందుతున్న మర్పడ్గ శ్రీ సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో అడుగిడాలని, అమ్మవారికి స్వర్ణ కిరీట ధారణ చేయాలని కంచి స్వామి వారిని ఆలయ చైర్మన్ బ్రహ్మశ్రీ డాక్టర్ హరినాథశర్మ ఆహ్వానించారు. దీంతో స్వామివారు సానుకూలంగా స్పందించినట్లు సిద్ధాంతి చంద్రశేఖర శర్మ, డాక్టర్ హరినాథశర్మ స్పష్టం చేశారు. మొదటగా శ్రీవిద్యాధరి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిద్ధాంతి చంద్రశేఖరశర్మ కంచి స్వామి పరమాచార్యను ఘనంగా సత్కరించారు.

శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామిని సత్కరిస్తున్న చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్పర్సన్

'స్వచ్ఛత హి సేవా'ను విజయవంతం చేయాలి

మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త : ఈనెల 17 నుండి వచ్చేనెల 2వ తేదీ వరకు నిర్వహించబోయే స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పట్టణంలోని వార్డు ఆఫీసర్లు,మెప్మా రిసోర్స్ పర్సన్‌లతో పాటు పట్టణ ప్రజలందూ పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబోయే కార్యక్రమంపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని, వారికి తడి, పొడిచెత్త విభజన,ప్లాస్టిక్ నిషేదం, స్వచ్ఛదనం, పచ్చదనం, చెత్త నుండి కొత్త వస్తూల తయారీ, పబ్లిక్ ప్రదేశాలల్లో శుభ్రపరచడం, మార్కెట్‌లు, దేవాలయాలు, చెరువుల ముందు శుభ్రపరచడం. పారిశుద్య కార్మికుల ఆరోగ్య పరీక్షలు, ఇన్సూరెన్స్ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్,సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం,వన మహోత్సవ సూపర్‌వైజర్ జాలిగం శంకర్,పర్యావరణ అధికారి రవికుమార్, మెప్మా సిఈవో రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే తల్లీబిడ్డలు క్షేమం

మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న

పోషణమాసం వేడుకల దృశ్యం

హుస్నాబాద్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త : పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటారని మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం జాతీయ పోషణమాసం సందర్భంగా ఐసిటిఎస్ ఆధ్వర్యంలో రిటైడ్ ఉద్యోగుల భవనంలో మహిళలు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారంపై ఆశా కార్యకర్తలతో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక ఆహార లోపాన్ని ఎక్కువగా పిల్లలు, గర్భిణీలు, బాలింతలలో ఎక్కువ చూస్తుంటామని దీనిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పోషణమాస కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ పౌష్టికాహారం గురించి పౌష్టికాహారం తీసుకోకుంటే జరగే అనర్థాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లలు,బాలింతలు,గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండాలనేదే ప్రభుత్వ ధ్యేయం అని,అందుకే అంగన్ వాడీ కేంద్రాల ద్వార ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటుచేయడంతో పాటు పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కోమటి స్వర్ణలత,వాల సుప్రజనవీన్‌రావు,బొజ్జ హరీష్, సిడిపివో జయశ్రీ,అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కూల్చివేత కొద్ది రోజులు ఆపండి : రవీందర్‌గౌడ్

మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 11,ప్రభాతవార్త : పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనుల్లో రోడ్లకు అడ్డుగా ఉన్న బిల్డింగ్‌ల కూల్చివేతను అధికారులు కొద్దిరోజులు ఆపాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ విస్తరణ పనుల్లో తొలగిస్తున్న రోడ్లపై ఉండే బిల్డింగ్‌లలో చిన్న,సన్నకారు వ్యాపారులు వ్యాపారాలు చేసుకుంటున్నారని పండగల ముందే వారికి కొంత మేరకు లాభాలు వచ్చే అవకాశం ఉంటుందని ఈ విషయాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకుని కొద్ది రోజులు వారికి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ క్యాక్రమంలో పార్టీ నాయకులు ఎలగందుల శంకర్,వేల్పుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణ పనులను పరిశీలించిన అధికారి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : వక్ఫ్ భూమిని కాపడాలంటూ సిద్దిపేట తంజీమ్ ముస్లిం మత పెద్దలు గతంలో మున్సిపల్ అధికారులకు ఇటీవల తహశీల్దార్‌కు వచ్చిన ఫిర్యాదు మేరకు సర్వే నంబర్ 471లో అక్రమంగా జరుగుతున్న నిర్మాణ పనులను మత పెద్దలతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారి సర్రీన్‌భాను మంగళవారం పరిశీలించార. అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణ పనుల అనుతులపై ఆరా తీశారు. అనుమతులు లేవని నిర్వహకులు తెలపడంతో పనులు నిలిపి వేయాలని ఆదేశించారు. గతంలో ముస్లిం పెద్దలు ఇచ్చిన ఫిర్యాదుపై మొత్తం వక్ఫ్ భూమిని పరిశీలించారు. ఆమె వెంట తంజీమ్ మత పెద్దలు తదితరులు ఉన్నారు.

వక్ఫ్ భూములను పరిశీలిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి



టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

పార్టీని మరింత బలోపేతం చేయండి

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : టిపిసిసి నూతన అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నాయకులు నరుకుల శివప్ప మంగళవారం హైదారాబాద్‌లో కలిసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై మహేష్‌కుమార్‌గౌడ్ ఆరా తీసినట్లు నరకుల శివప్ప తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు తాడూరి శ్రీనివాస్‌గౌడ్, చందిరెడ్డి తిరుపతిరెడ్డి, వంగరి నాగరాజు తదితరులు ఉన్నారు.

సభ్యత్వ నమోదులో మండలాన్ని ఆదర్శంగా నిలుపుతాం

-బిజెపి మండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి



వేలూరులో బిజెపి సభ్యత్వ నమోదు చేస్తున్న బిజెపి నాయకులు

వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వర్గల్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం వేలూరు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ నమోదుకు గ్రామాల్లోని యువత, నిరుద్యోగులు, మహిళలు, రైతుల నుంచి ఊహించని విధంగా స్పందన వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి సభ్యత్వ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బూత్ నుండి 300 సభ్యత్వాలు స్వీకరిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పంజాల వెంకట్ గౌడ్, సభ్యత్వ నమోదు కన్వీనర్ తిరుపతిరెడ్డి, కో-కన్వీనర్లు నాగరాజుగౌడ్, రవీందర్‌గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షులు శివరాములుగౌడ్, దండు భాస్కర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ నర్సింలుగౌడ్, ఎలేందర్, బాలు, అశోక్ పాల్గొన్నారు.

ఆయాచితం నటేశ్వరశర్మ మృతి సాహితీ లోకానికి తీరనిలోటు

-యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి

వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): ప్రముఖ పండితులు డాక్టర్ ఆయాచితం నటేశ్వరశర్మ మృతి తెలంగాణ సాహితీ లోకానికి తీరనిలోటని వర్గల్ క్షేత్ర వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ముఖ్యంగా వర్గల్ క్షేత్రంలో ఎంతో అనుబంధం కలిగిన ఆయన అవధాన భారతి పురస్కారం అందుకున్నట్లు గుర్తు చేశారు. సంస్కృతాంధ్ర విద్వత్కవిగా ప్రసిద్ధికెక్కిన ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దాశరథి కృష్ణమాచార్య పురస్కారంతో సత్కరించినట్లు తెలిపారు. కామారెడ్డి ప్రాంతానికి చెందిన ఆయన సాంస్కృత ఆంధ్ర ప్రధానాచార్యులుగా సుపరిచితుడు కాగా, కవి, రచయిత, అష్టావధానిగా ప్రసిద్ధికెక్కినట్లు చెప్పారు. కవిరత్న అవదాన శిరోమణిగా తదితర ఎన్నో బిరుదులు అందుకోగా, శ్రీ వెంకటేశ్వర ఓరియంటల్ కళాశాల నుండి వ్యాకరణ శిరోమణి పురస్కారం అందుకున్నట్లు పేర్కొన్నారు. సంస్కృత ఆంధ్ర భాషలలో వందలాది రచనలు చేసిన ఆయన ప్రకృత విద్యా పరిషత్ ఓరియంటల్ కళాశాలలో ఉపన్యాసకునిగా, అక్కడే ప్రధానాచార్యులుగా పనిచేసినట్లు గుర్తుచేశారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీ ప్రాచ్యభాష పీఠాధిపతిగా సేవలందించిన ఆయన వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దగా, నటేశ్వరశర్మ అందించిన సేవలు ఉమ్మడి రాష్ట్రాల సాహితీ ప్రియులకు ఎప్పుడూ గుర్తిండిపోతాయని వివరించారు.

అన్నదానం మహాదానం : నాయిని యాదగిరి

గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): అన్నదానం మహాదానం అని పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద ఆర్యవైశ్య నాయకుడు గంగిశెట్టి పవన్ కుమారుడు వచన్ పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయిని యాదగిరి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో ముందు వరుసలో ఆర్యవైశ్యులు ఉంటారని, ప్రతి మంగళవారం పులిహోర పంపిణీ చేయడం గొప్ప విషయమని అన్నారు. తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా గంగిశెట్టి పవన్ పులిహోర పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వాలు ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుగా చూశాయని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, మహాసభ సేవాదళ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్యాల భద్రయ్య, ఆర్యవైశ్యులు నోముల మహేందర్, బెల్లె సంతోష్, మహంకాళి ప్రసాద్, వెంకటేశం, లక్ష్మణ్, గంగిశెట్టి పవన్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించాలి

నంగునూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : కులమత బేధాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను నిర్వాహకులు నిర్వహించాలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని నంగునూర్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మండలంలోని వినాయక మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక నిమజ్జనం సందర్భంగా డిజే వినియోగించొద్దన్నారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనొద్దన్నారు. కార్యక్రమంలో రాజగోపాల్‌పేట ఎస్ఐ ఎం.డి. ఆసిఫ్,హెడ్ కానిస్టేబుల్ సంపత్, కానిస్టేబుళ్లు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ భక్త బృందానికి సన్మానం

వర్గల్, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): వర్గల్ మండలం నెంటూర్ గ్రామంలో మట్టి వినాయకున్ని ప్రతిష్టించిన హనుమాన్ భక్త బృందంను మంగళవారం రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామరాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ మట్టి గణపతులను ప్రతిష్టించాలని గత రెండు దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేయడం జరుగుతుందని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని నెంటూర్ హనుమాన్ భక్త బృందం నాలుగు సంవత్సరాలుగా మట్టి వినాయకున్ని ప్రతిష్టించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వారిని సన్మానించినట్లు తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా : జీవన్‌రెడ్డి

కోహెడ , సెప్టెంబరు 10, ప్రభాతవార్త : మండలంలోని వింజపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సిబ్బంది లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదే గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది అన్నాడి దినేష్‌రెడ్డి తెలుసుకున్నారు. మంగళవారం పాఠశాలలో విద్యా వలంటరీని నియమించేందుకు తన వంతు సహకారంగా ఆర్థికసాయం చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గత కొద్దేళ్లుగా తన మిత్రులతో కలసి కృషి చేస్తున్నామన్నారు. గతంలో సైతం విద్యావాలంటరీని నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. అంతే కాకుండా విద్యార్థులను ఆకర్షించే విధంగా పలు కార్యక్రమాలు సైతం చేసినట్లు చెప్పారు. పాఠశాలలో విద్యార్థుల చదువు కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న జీవన్‌రెడ్డిని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

ఓపెన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల గడువు పొడిగింపు

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 10,ప్రభాతవార్త : హుస్నాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓపెన్ డిగ్రీ (దూర విద్య)ద్వార బిఏ,బికాం, బిఎస్సి కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు గడువు ఈనెల 30వ తేదీవరకు పొడిగించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులతో పాటు చదువుకోవాలనే ఆసక్తిగల విద్యార్థులు 2024,25 విద్యా- సంవత్సరంలో ఓపెన్ డిగ్రీలో చేరేందుకు ఇది చివరి అవకాశం అన్నారు. కళాశాలలో చదువుకోవాలని ఉత్సాహం ఉన్న విద్యార్థులు పూర్తి వివరాల కోసం 7989396263 నంబర్‌కుకు సంప్రదించాలన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో హై స్కూల్‌కు రసులాబాద్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్ మంగళవారం వాలీబాల్ పోల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణించి గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, పిఈటీ నరసింహులు, వాలీబాల్ క్రీడాకారులు రజనీకాంత్, మణిదీప్‌రెడ్డి, ప్రవీణ్, సందీప్, ప్రశాంత్, శ్రీకాంత్, రజిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి చేనులను పరిశీలించిన ఏఈవో

నంగునూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను మంగళవారం ఏఈవో చైతన్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో ఎంతో వరి పంట నష్టపోయిందో ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. నష్టపోయిన పంట పొలాల వివరాలను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు వేల్పుల ఐలయ్య, కాగిత రాములు, పంగ రవి, సుండు నర్సింలు, వర్దోలు రమేష్, నెల్లుట్ల సత్యం తదితరులు ఉన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

నర్సాపూర్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: ఎయిడ్స్ హెచ్ఐవిలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శేషచారి అన్నారు. మంగళవారం జూనియర్‌కళాశాలలో విద్యార్థులకు ప్రిన్సిపాల్ సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి క

గురుకుల పాఠశాలను తరలించవద్దంటూ ధర్నా

కడ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు.

కొడంగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త : దౌల్తాబాద్ మండలం నీటూరు గ్రామంకు మంజూరైన గురుకుల పాఠశాలను వేరే ప్రాంతాలకు తరలించవద్దంటూ కొడంగల్ కడ కార్యలయంలో నీటూరు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా కార్యక్రమంను చేపట్టారు. తమ గ్రామం నుండి కొడంగల్ పట్టణంకు పాఠశాలలు, కళాశాలకు వస్తున్న విద్యార్థులకు సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో వందల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు విద్యార్థులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కడ ప్రత్యేక అధికారి ఈ విషయంపై చర్యలు తీసుకోని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

కొడంగల్, సెప్టెంబర్10, ప్రభాతవార్త : సెప్టెంబర్ 11 నుండి 17వ తేది వరకు జరిగే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ కొడంగల్ నియోజకవర్గం కార్యదర్శి ఎండి మహమూద్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను కొడంగల్ నియోజకవర్గ కార్యలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని మండలాల కార్యదర్శులు, కౌన్సిల్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల స్వేచ్ఛను హరించింది బిఆర్ఎస్సే

కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు

షాద్‌నగర్ సెప్టెంబరు 10, ప్రభాతవార్త : గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులు సమస్యలు ప్రశ్నిస్తే వారిపై అప్పటి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడంతో పాటు రౌడీ షీట్‌లను కూడా తెరిచిందని కాంగ్రెస్ ఆదివాసీ గిరిజన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘు విమర్శించారు. ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యలను రఘు తప్పుబడుతూ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తన మామ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జర్నలిస్టులను ఎంత నీచంగా చూశాడో టీవీ ప్రత్యక్ష ప్రసారాల్లో ప్రజలందరు చూశారని గుర్తుచేశారు. గురివింద చందంగా తగుదునమ్మా అంటూ మీడియాపై ప్రేమ వలకబోసినట్లు హరీష్ రావు నటిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రశ్నించిన జర్నలిస్టులపై ఎన్నో కేసులు, రౌడీ షీట్లు నమోదు చేశారని గుర్తుచేశారు. యూట్యూబర్లపై ప్రేమ కురిపిస్తున్న హరీష్ రావు గత ప్రభుత్వంలో తీర్మాన్ మల్లన్న యూబ్యూట్ ఛానల్‌పై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేశారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌వి ముసలి కన్నీరు అని కొట్టి పారేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుత జర్నలిజంలో వింత పోకడలపై మాట్లాడితే దాన్ని రాజకీయం చేసి చూడడం సరికాదన్నారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సతీమణి చనిపోతే ఆ కార్యక్రమానికి వచ్చి ఇలా రాజకీయం చేసి మాట్లాడడం హరీష్ రావు హోదాకు తగదని హితవు పలికారు.

నర్సరీని పరిశీలించిన టెక్నికల్ అసిస్టెంట్

నర్సరీని పరిశీలిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో గల ఉపాధి హామీ నర్సరీని టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ప్రభుత్వ నిబందనల ప్రకారం నర్సరీ నిర్వహాన ఉండాలని అన్నారు. మొక్కలు ఏపుగ పెరిగిన తరువాత సరఫర చేయాలని అన్నారు. మొక్కలలో గల గడ్డిని తీసివేయాలని ఆయన తెలిపారు. మొక్కల వేర్లు భూమిలోకి వెల్లకుండ సిప్పింగ్ చేయాలని అన్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ రాషోద్దిన్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనసేవక్ ఉన్నారు.

అర్హులైన ప్రతి రైతుకు రుణాలు మాఫీ : ఎఓ తులసీరాం

పూడూరు మండలం కెరవెల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ తులసీరాం

పూడూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : అర్హులైన ప్రతిఒక్కరైతుకు రుణాలు మాఫీచేసేవిధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని మండల వ్యవసాయశాఖ అధికారి తులసీరాం పేర్కొన్నారు. మంగళవారం పూడూరు మండలం పరిధిలోని సిరిగాయపల్లి, కెరవెల్లి, దేవనోనిగూడ గ్రామాల్లో రైతులకు రుణమాఫీలో భాగంగా కుటుంబ నిర్ధారణపై అవగాహన, వివిధ పంటలపై సస్యరక్షణ సూచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రుణాలు మాఫీకాని అర్హులైన రైతులకు అండగా ఉండేందంకే ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు, రుణాలు మాఫీకాని రైతులెవరూ దిగులు చెందకుడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఓలు షరీష, సాయిరాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం రాంచెంద్రయ్య, మోయిన్, సీతారాంరెడ్డి, ఇబ్రాహీం, జాఫర్, ఖాసీం, ఖదీర్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు

నిమజ్జనానికి తరలిన గణనాథులు

లడ్డును దక్కించుకున్న కండాక్టర్ బాల్‌రాజ్

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా షాబాద్ మండల కేంద్రంలో వాడవాడలో గణనాథులకు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. విఘ్నాలు తొలగించాలంటూ ప్రజలు, యువకులు సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జానానికి తరలివెళ్లారు. షాబాద్ మండల కేంద్రంలో గోల్డ్‌ఫేస్ కాలనీలోని లడ్డును కం డాక్టర్ బాల్‌రాజ్ రూ. 99999వేలకు లడ్డును దక్కించుకున్నాడు.

చాకలి ఐలమ్మకు నివాళులర్పింస్తున్న నాయకులు

చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆమనగల్లులో స్థానిక రజకసంఘం ప్రతినిధులతో కలిసి చాకలి ఐలమ్మకు నివాళులు అర్పిస్తున్న ఎంపీడీఓ మాధురి కుసుమ

ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రజాసంఘాలు, రజక సంఘం నాయకులు

మంబాపూర్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న దృశ్యం

మేడ్చల్‌లో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రజక సంఘం నాయకులు

చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

ఐలమ్మ స్ఫూర్తితో మందుకు సాగాలి

మాడ్గుల, సెపెంబర్10, ప్రభాతవార్త:- భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూత్తితో ముందుకు సాగలని మాజీ జడ్పీటీసీ సభ్యులు పగడాల రవితేజ అన్నారు. మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామ పంచాయితీలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు శంకర్, బొడ్డు యాదయ్య, కొండయ్య ,నరేష్, వెంకట నారి, శ్రీనివాస్‌గౌడ్, దళపతిగౌడ్, శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో..

షాబాద్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన అమరజీవి చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో నాయకులు తమ్మలి రవీందర్, అస్మత్‌పాష, రాము, రాహుల్‌గుప్తా, ఆశోక్, రమేష్, నర్సింలు, కార్తీక్, రవి తదితరులు ఉన్నారు.

మండల కేంద్రంలో

చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ....భూస్వాములపై పోరాటం చేసి, దున్నే వాడిదే భూమి అని కొట్లాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో జిల్లా రజక సంఘం జేఏసీ అధ్యక్షులు గడ్డం చంద్రయ్య, బీసీసేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు, స్వచ్ఛభారత్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేపీ మండల అధ్యక్షులు కిరణ్, ఎంపీటీసీ ఆశోక్, నాయకులు రాహుల్, రవి, సురేష్, రమేష్, అస్మత్‌పాషా, ఆక్తర్‌పాషా, మధు తదితరులు ఉన్నారు.

ఆమనగల్లు మండలంలో...

ఆమనగల్లు, సెప్టెంబర్10, ప్రభాతవార్త: భూమి, భుక్తి, వెట్టిచాకరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన వీరత్వ పోరాటం అన్ని తరాలకు ఆదర్శనీమని ఎంపీడీఓ మాధురి కుసుమ అన్నారు. ఆమనగల్లు రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని ఐలమ్మ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి స్థానిక ఎంపీడీఓ మాధురి కుసుమ, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై నిర్వహకులతో కలిసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నాగిళ్ళ బుచ్చయ్య, తిరుపతయ్య, యాదగిరి, అయోధ్య, యాదయ్య, రమేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

మేడ్చల్‌లో...

మేడ్చల్, సెప్టెంబర్ 10. ప్రభాతవార్త : తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని మేడ్చల్‌లో మంగళవారం రజక సంఘం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణం, గుండ్లపోచంపల్లి, శ్రీరంగవరం గ్రామాల్లో ఆమె విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల జేఏసీ చైర్మన్ పంజగారి అంజనేయులు, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నరహరి, నాయకులు శ్రీనివాస్, వెంకటయ్య, రమేష్, కోటయ్య, రాజు, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో...

కడ్తాల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : తొలితరం భూపోరాట ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మకు కడ్తాల్ మండల రజక సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, సింగిల్‌విండో ఛైర్మన్ గంప వెంకటేష్‌గుప్తా, మాజీ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, నాయకులు నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి, భుక్తికోసం జ్వలించిన నిప్పుకణిక అని, తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత అని కీర్తించారు. కార్యక్రమంలో గూడూరు భాస్కర్‌రెడ్డి, మంగళపల్లి నరసింహ, బొల్లం నరేష్, రజక సంఘం నాయకులు వెంకటయ్య, సోమరాజు, శేఖర్, కరుణాకర్, బాల్‌రాజ్, గిరి, శంకర్, మధు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో..

పెద్దేముల్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త: దొరల పెత్తనాన్ని ఎదురించి రజాకార్లను తరమికొట్టిన వీరవనిత, దొరల గడీలను గడగడలాడించినవిప్లవమూర్తి చాకలి ఐలమ్మ అని మాజీ యంపిటిసి యాలటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసోషల్ వర్కర్ కె.వెంకటయ్య, చాకలి దత్తు, మొండి బాలప్ప, తెరువటి నర్సిములు, చాకలి రాజు. సిఎచ్.చంద్రయ్య, సిహెచ్.నాగేష్, టి.యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ పట్టణంలో...

కొడంగల్ రూరల్, సెప్టెంబరు 10ః చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ప్రజాసంఘాలు, రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకర్లు, దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఐలమ్మ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, చంద్రప్ప, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు ముత్యప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోషాధికారి రవి, ఉపాధ్యక్షురాలు వెంకటమ్మ, హస్నాబాద్ వెంకటయ్య, తుంకిమెట్ల అంజయ్య, ఆర్.శంకర్, చాకలి శ్రీను, నాగరాజు, మహేశ్, అంజి, రఘు, విష్ణుతేజ, నరేందర్, బాలమణి, అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్‌బాబు, ఉద్యమకారుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యావికాస్‌పై రాజకీయాలు తగవు : దివంగత మంత్రి తనయుడు రాకేష్

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి : న్యాయస్థానం పరిధిలో ఉన్న విద్యావికాస్ ఆస్తులపై రాజకీయాలు చేయడం తగదని దివంగత మంత్రి ఎం.చంద్రశేఖర్ తనయుడు ఎం.రాకేష్ వ్యాఖ్యానించారు. తన పెద్ద నాన్న మాజీ మంత్రి ఎం.మాణిక్‌రావు వర్ధంతిలో విద్యావికాస్ ఆస్తులపై కొంతమంది మాట్లాడటం శోచనీయమని అన్నారు. తాండూరులో మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విద్యావికాస్ ట్రస్ట్ ప్రతినిధులు ఎం. రాకేష్, ఉత్తమ్‌చంద్, మాజీ జడ్పీటీసీ ధారాసింగ్ మాట్లాడారు. 1972లో దెక్కన్ పార్టరీస్ ప్రైవేట్ లిమిటెడ్ భూములను మాణిక్‌రావు కోర్టు ద్వారా కొనుగోలు చేసి విద్యావికాస్ సమితి, ట్రస్ట్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అప్పటికీ మాణిక్‌రావు రెండో వివాహం కాలేదన్నారు. 1993 తర్వాత ఆయన రెండో భార్య శశిప్రభ తెరపైకి వచ్చి విద్యావికాస్ ఆస్తులపై కన్నేశారని విమర్శించారు. 1993లో ఐదు ఎకరాల భూములను 16 ప్లాట్లుగా విభజించి విక్రయించగా వచ్చిన డబ్బులను ఎక్కడ ఖర్చు చేశారని వారు ప్రశ్నించారు. 1995-96లో అంతారం వద్ద విద్యావికాస్‌కు చెందిన 5 ఎకరాలను కొనుగోలు చేసిన వ్యక్తులే ఈరోజు వ్యాఖ్యానాలు చేయడం విడ్డూరంగా ఉందని రాకేష్ మండిపడ్డారు. తమ పెద్దనాన్న 2011-12లో అనారోగ్యం బారినపడితే ఆయన మానసిక పరిస్థితి బాగాలేదని వైద్యులచే సర్టిఫికేట్ పొంది ఆస్తులపై కన్నేశారని అన్నారు. మౌనంగా ఉన్నామని తమ కుటుంబం జోలికి వస్తే బాగుండదని ఆయన హెచ్చరించారు. ట్రస్ట్‌కు చెందిన ఐదెకరాల భూములు కొనుగోలు చేసిన ఓ మున్సిపల్ మాజీ చైర్మన్ పదేపదే నీతులు వల్లెవేయడం సిగ్గు చేటని ధారాసింగ్, ఉత్తమ్ మండిపడ్డారు. 1994లో విద్యావికాస్ ట్రస్ట్‌ను పునర్విభజించి అదనంగా మరో నలుగురు ప్రముఖులను సభ్యులుగా నియమించారని గుర్తు చేశారు. తమను ట్రస్ట్ నుంచి తొలగించేందుకు శశిప్రభ చేసిన ఎత్తులను కోర్టు ద్వారా ఎదుర్కొన్నామని తెలిపారు. ఆస్తులను రక్షించేందుకు తాము ఎల్లవేళలా కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో అనేక దఫాలుగా గొడవలు జరిగాయని, అప్పట్లో ఈ వ్యక్తులెవరూ కనిపించలేదని మండిపడ్డారు. తమ ప్రాణాలకు తెగించి ఆస్తులు కాపాడుకుంటున్నామని, కేవలం మాణిక్‌రావు జయంతి, వర్ధంతికి వచ్చి ఆస్తులపై వ్యాఖ్యానాలు చేయడం శోచనీ

మాట్లాడుతున్న ట్రస్ట్ సభ్యులు.

సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నియంత్రిద్దాం : డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ

రిజిస్టరును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మీ

షాద్‌నగర్ సెప్టెంబరు 10, ప్రభాతవార్త : ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆరోగ్య మహిళా కార్యక్రమానికి షాద్‌నగర్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మీ ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ఓ.పి. రిజిస్టరును పరిశీలించారు. అనంతరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ స్రవంతితో మాట్లాడుతూ ఆరోగ్య మహిళా ప్రోగ్రాంకు వచ్చిన మహిళలందరికీ వారికి కావాల్సిన పరీక్షలు చేయించి, మందులు ఇవ్వాలన్నారు. బి.పి., షుగర్ పేషెంట్లకు నెలకు సరిపడా మందులు ఇవ్వాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్ శివతో మాట్లాడుతూ మహిళల నుంచి రక్త నమూనాలు సేకరించి, జిల్లా ఆసుపత్రి కొండాపూర్ టీహబ్‌కు పంపాలని సూచించారు. ఫార్మసిస్టు ఉదయ్ కుమార్‌తో మాట్లాడుతూ పిహెచ్‌సీలో మందుల కొరత ఉన్నట్లయితే వెంటనే జిల్లా ఫార్మసీకి ఇండెంట్ పెట్టాలన్నారు. మొత్తం 65 మంది మహిళలను పరీక్షించారని, అందులో 14 మంది మహిళల నుంచి రక్త నమూనాలు సేకరించినట్లు పిహెచ్‌సీ వైద్యులు తెలిపారు. అనంతరం రోగులతో ఆపరేషన్ డెంగ్యూ ప్రతిజ్ఞ చేయించారు. నేను నా ఇంటి పరిసరాల పరిశుభ్రతకు నీరు నిల్వకుండా జాగ్రత్త తీసుకుంటానని, దోమల వ్యాధిని అరికట్టడమే కాకుండా మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, తదితర వ్యాధుల నుండి, దోమ కాటు నుండి నన్ను నేను రక్షించుకునేందుకు చర్యలు తీసుకుంటానని, సమాజంతో మమేకమై డెంగ్యూ వ్యాధిని నియంత్రిద్దాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, ఎంఎల్ఎస్‌పి వైద్యాధికారులు సంధ్య, ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, ఫార్మసిస్టు ఉదయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బిజెపి రాష్ట్ర గొర్ల కాపర్ల కో కన్వీనర్‌గా రాజా రమేశ్ కురుమ నియమాకం

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: తెలంగాణ బీజేపీ ఓబీసీ గొర్ల కాపర్ల రాష్ట్ర కో కన్వీనర్‌గా ఇస్మాయిల్ ఖాన్‌గూడకు చెందిన గొంగళ్ల రాజారమేశ్ కురుమ నియమితులైనట్లు పార్టీ నాయకులు మంగళవారం నాడొక ప్రకటనలో తెలిపారు. తనను రాష్ట్ర గొర్ల కాపర్ల కో కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు జి. కిషన్‌రెడ్డితో పాటు స్థానిక ఎంపీ ఈటల రాజేందర్, రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, ఉపాధ్యక్షుడు గొంగళ్ల మహేశ్ కురుమతో పాటు పోచారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు సురేశ్ నాయక్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

షాద్‌నగర్ ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి విరాళం

షాద్‌నగర్, సెప్టెంబరు 10, ప్రభాతవార్త : నియోజకవర్గంలో నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత సోమిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి సంకల్పం తలపెట్టిన స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్‌కు మద్దతుగా పలువురు విద్యావేత్తలు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు స్పందిస్తున్నారు. తాజాగా షాద్‌నగర్ ఎంఎన్ఆర్ సేవా సంస్థల అధినేత సోమిరెడ్డి నరేందర్ రెడ్డి తనవంతుగా ఐదు లక్షల రూపాయల విరాళం ప్రకటించారు. ఎమ్మెల్యే శంకర్ పులుపును అందుకొని ఐదు లక్షల రూపాయల విరాళం ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణానికి అందజేస్తున్నట్లు సోమిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంతో స్ఫూర్తినిస్తుందని అన్నారు.

మార్కెట్ ధరకే భూమి కొనుగోలు చేశా

మాడ్గుల, సెపెంబర్10, ప్రభాతవార్త:- మాడ్గుల మండలంలోని నాగిళ్ల గ్రామశివారులోని సర్వే నెంబర్ 512'/2లో 22గుంటల భూమిని మార్కెట్ ధరకే కొనుగోలు చేసినట్లు సరికొండ గ్రామానికి చెందిన కిరణ్ ఒక్క ప్రకటణలో తెలిపారు. గత ఏప్రిల్ 19న ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన యాతం శివ 22గుంటల భూమిని 22లక్షలకు తన అక్కర కోసం తన దగ్గర 2020 సంవత్సంలో 3లక్షలు, 2011లో 11లక్షలు, 2022లో మరో 6లక్షలు రిజిస్ట్రేషన్ గత ఏప్రిల్19న మరో 2లక్షలు తీసుకుని మాడ్గుల జాయింట్ రిజిష్ట్రర్ దగ్గర రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. గత కొంత కాలంగా యాతం శివ, యాతం జంగయ్యలు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తను డబ్బులు ఆవ్వకుండ అక్రమంగా భయభ్రాంతులకు గురి చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. శివ బిటెక్ చేసిన వ్యక్తి అన్నారు. యాతం శివకు ఇచ్చిన ప్రతి రూపాయకు తన దగ్గర బాండ్ పేపర్ ఉన్నాయన్నారు. శివవారి కుటుంబ సభ్యులు గత నాలుగు నెలల క్రితం నాపై దాడి చేసి తనను గాయపరిచినట్లు తెలిపారు. యాతం శివ కుటుంబ సభ్యులనుండి తనకు ప్రాణహాని ఉందన్నారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం

నిమర్జనానికి తరలివేళ్తున్న గణనాథుడు

మాడ్గుల, సెసెంబర్10, ప్రభాతవార్త:- వినయక చవితి పండగను పురస్కరించుకుని మాడ్గుల మండలంలోని పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారు. మంగళవారం వినాయక పండగ మూడు రోజుపూర్తి కావడంతో నిమజ్జనానికి సన్నద్దమయ్యారు. ఆర్కపల్లి లో శాలివహాణ సంఘం ఆద్వర్యంలో ఏర్పటు చేసిన గణనాథుడిని వద్ద లడ్డు వేలం వేశారు. పెద్దలడ్డును సిర్సవాడ శేకర్18వేలకు దక్కించుకున్నారు. చిన్న లడ్డు శేకర్6700లకు, కలుశం 10వేలకు సిర్సవాడ యాదగిరి, స్వామి వారి వస్తాలు 4వేలకు సిర్సవాడ శ్రీనివాస్ దక్కించుకున్నారు. అనంతరం గణనాథుడి నాగర్జున సాగర్ నిమర్జనానికి తరిలించారు. ఈ కార్యాక్రమంలో సిర్సవాడ యాదగిరి, శ్రీనివాస్, సతీష్, పాండు, వెంకటేశ్, శేకర్, రమేష్, గణేష్, కుమార్, మహేష్ ,శ్రీకాంత్, చరణ్‌తేజ్ తదితరులు తరిలివేళ్లారు.

ఆర్థిక సహాయం అందజేసిన డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త : పట్టణ కేంద్రంలో బిసి వార్డుకు చెందిన రాజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ రంగారెడ్డి జిల్లా ఎంపిటిసి ఫోరం జిల్లా గౌర అధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఇటీవల మృతి చెందిన సుద యాదమ్మ కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులు, కుటుంబ సభ్యులు ఎవరు అధైర్య పడవద్దని, ఏ ఆపద వచ్చినా నేనున్నానని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు జాంగీర్ బాబా, గ్రామ పెద్ద బోను వెంకటేష్, వడ్డెరాజు, రంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు క్యామ రాజేష్, శేఖర్, మహేష్, రాఘవేందర్, శివలింగం, హరీష్, నరేష్, దయాకర్, శ్రీశైలం, శంకర్, యాదగిరి పాల్గొన్నారు.

మున్సిపల్‌లో అవుశాపూర్, అంకుశాపూర్ గ్రామాల విలీన ప్రక్రియ పూర్తి

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త: మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్ తదితర గ్రామాలను మంగళవారం ఘట్‌కేసర్ మున్సిపల్ అధికారులు మున్సిపాల్టిటీలో విలీనం చేసుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం. పావనిజంగయ్య యాదవ్, కమిషనర్